
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 16, ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## భద్రాచలంలో పర్యటించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



3 లో..

### తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే

# బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి

- అబద్ధాల కాంగ్రెస్ కు గుణపాఠం నేర్పాలి
- ప్రజల్లోకి వెళ్ళి పని చేయాలి
- పోలింగ్ స్టేషన్ యూనిట్ గా పని చేయాలి
- పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ, ఎమ్మెల్సీ తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే మెచ్చా





చంద్రుగొండ సూర్య (మేజర్‌న్యూస్) - ఒకసారి మోసపోయాం.. ఈ ఎన్నికల్లో అలా జరగకుండా జాగ్రత్త పడి, బీఆర్ఎస్ ఎంపీలను మంచి మెజార్టీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం లాక్ష్యా గార్డెన్ లో చంద్రుగొండ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) అధ్యక్షతన చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

## భద్రాచలం రెండవ వంతెన ప్రారంభించిన కలెక్టర్



2 లో..

## భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




3 లో..

## జానీ.... నీ ప్రయాణం ఎటు

-డివి పై అవిశ్వాస తీర్మాన పరీక్ష రోజు దుమ్మా కొట్టావు....

2 లో..



- నమ్మించి ప్లేట్ ఫిరాయించావని మండి పడుతున్న కౌన్సిలర్లు
- కబ్జా చేసిన ఆ గిరిజనుని భూమిని కాపాడుకోవడానికేనా??
-ప్రజల బహిరంగ చర్చాలు...
- టిఆర్ఎస్‌లో ఉంటావా??....
లేక కాంగ్రెస్‌లో చేరుతావా... ???

# మందలపల్లి లో భారీ మట్టి తవ్వకాలు..

- నిద్ర అవస్థలో సంబంధిత అధికారులు
- మట్టి అక్రమార్కులపై నిఘా కరువు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - గత కొంతకాలంగా మండలంలో మట్టి అక్రమార్కులు బరిదిగించి పెట్రేగిపోతున్నారు. అదును దొరికితే చాలు కొండలను సైతం పిండి చేసి గుట్టు చప్పుడు కాకుండా మట్టి తవ్వకాలను కొనసాగిస్తున్నారు.ఈ విషయాన్ని పలుమార్లు పత్రికలలో ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ మట్టి అక్రమార్కులకు అండగా ఉంటూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు.



3 లో..

## తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే

# బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి





ఈ సమావేశంలో నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఎక్కడివారక్కడ బూత్ స్థాయిలో పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించి ఓటర్లను చైతన్య పరిచి తన గెలుపునకు పనిచేయాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు పార్లమెంట్ లో అడుగుపెట్టి తెలంగాణ విభజన హక్కుల కోసం, ప్రాజెక్టులు, నిధులు, ప్రజా సమస్యలపైన గళం వినిపించి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. భద్రాచలం - కొవ్వూరు రైలు రైల్వేలైన్ కోసం 120 లేఖలు రాశానన్నారు. వందలసార్లు మంత్రులు, ఉన్నతాధికారులు చుట్టూ తిరిగి సాధించడం జరిగిందని గుర్తుచేశారు. జిల్లాలో 8 వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారుల ను తీసుకురావడం జరిగిందన్నారు. కెసిఆర్ ఆశీర్వదించి మీ వద్దకు పంపారని అదే రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రజా పాలన లో ,పదేళ్ళలో దేశంలో ఏ రాష్ట్రం లో జరగనటువంటి అభివృద్ధి పదేళ్లలో తెలంగాణను నెంబర్వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, రైతు ,కార్మిక వర్గాల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని తెలిపారు . చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, తో అనుబంధం ఉన్న తనకు ఈ ఎన్నికల్లో ఈసారి ఇరు మండలాల నుంచి భారీ మెజార్టీ రావాలని కోరారు. తనను గెలిపిస్తే కార్యకర్తలకు అండగా ఉండి, తలెత్తుకొని ఉండేలా చేస్తానని తెలిపారు.

**-పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఏది ఏమైనా అందరం కష్టపడి నామ నాగేశ్వరరావు ను మంచి మెజార్టీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. మోసపూరిత వాగ్దానాల తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. మచ్చలేని నాయకుడు నామను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మళ్లీ పార్లమెంట్ కు పంపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.... ఈసారి నామను రెండు లక్షల మెజారిటీతో గెలిపించు కోవాలన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెసు మోసం చేసిందని, ప్రజలు నాలుక కరుచుకుని, దిక్కు లేక విలవిలలాడుతున్నారని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పార్టీలో ఎంతోమంది సీనియర్లు ఉన్నా అందర్నీ పక్కనపెట్టి తనకు బీసీ బిడ్డగా మళ్లీ రెండోసారి రాజ్యసభకు పంపించారని చెప్పారు. నామను మళ్లీ గెలిపించి పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలోని తొమ్మిది ఎంపీ సీట్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని అందులో మొట్టమొదటిది ఖమ్మం సీటు అని రవిచంద్ర స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ రాష్ట్రంలోని తొమ్మిది ఎంపీ స్థానాలను బీఆర్ఎస్ గెలవబోతున్నట్లు సర్వేలు చెబుతున్నాయని ,మరో నాలుగు స్థానాల్లో ఢీ అంటే ఢీ గా పోటీ పడుతున్నామనన్నారు. పోలింగ్ స్టేషన్ యూనిట్ గా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల న్యాయనిర్ణేతలు అని కాంగ్రెస్ కు తగిన గుణపాఠం నేర్పేందు కు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. ప్రజల్లోకి వెళ్లి చైతన్యపరిచి నామ విజయానికి కృషి చేయాలన్నారు .సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించి, దేశంలో నెంబర్వన్ రాష్ట్రం గా చేశారని. నాలుగు నెలల్లో సంక్షేమ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభం లోకి నెట్టిందన్నారు. ఎక్కడికి వెళ్ళినా అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ కు జేజేలు కొడుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. నామాను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ఎంపీగా విభజన హామీలు, హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి కోట్లాది సాధించారని తెలిపారు. నల్ల చట్టాలు తెస్తే కేంద్రం మెడలు వంచి వెనక్కి తీసుకునేలా చేశారని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే నామ లాంటి మహా నాయకుడు మళ్లీ గెలవాలని తాతా మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాళ్లూరి జీవన్, ఖమ్మం జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ తమన్, జిల్లా అధికార ప్రతినిధి సూర్య ప్రకాష్, నియోజకవర్గ నాయకులు భుక్య ప్రసాదు, అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, జడ్పిటిసి భారత్ లావణ్య, వైస్ ఎంపీపీ రామారావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఎంపీటీసీలు లంక విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, మేడ మోహన్ రావు, సత్తి నాగేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, చీదెళ్ల పవన్, నరుకుల్ల వాసు, నరుకుల్ల అప్పాజీ, చాపలమడుగు రామరాజు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, భూపతి రమేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మందలపల్లి లో భారీ మట్టి తవ్వకాలు..



ఈ క్రమంలోనే మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారులో ఉన్న కొల్లాయికుంట చెరువులో భారీ యంత్రాలతో జెసిబి లను ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అర్ధరాత్రిళ్లు మట్టి అక్రమార్కులు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి మట్టిని తవ్వి దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుంది శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో మట్టి అక్రమార్కులు ఇదే అదునుగా చూసుకొని చెరువులోని మట్టిని దర్జాగా దోచుకుంటూ అధికారులకు సవాలు వందల ట్రిప్పులలో మట్టిని తరలిస్తూ అక్రమార్కులు ఆడింది ఆటగా పాడింది పాటగా వ్యవహరిస్తుంటే అధికారులు మాత్రం ని మ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సంబంధిత గ్రామ ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే కొల్లాయికుంట చెరువులో నిత్యం ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలు సోమవారం చెరువు వద్దకు పనుల నిమిత్తం వెళ్ళగా చెరువులో తొవ్వి ఉన్న ఐదు ఆరు అడుగుల లోతు ఉన్న గొయ్యిలను చూసి అవాక్కయ్యారు రాత్రికి రాత్రే చెరువును స్మశానం చేసిన తీరును జీర్ణించుకోలేక గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ దిశలోనే ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించి చర్యలు తీసుకుపోవడం పట్ల మట్టి అక్రమార్కుల మట్టి దోపిడీ అధికారులకు తెలిసే జరుగుతుందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఒక్కో లారీ మట్టి ట్రిప్పుకు రూ 5000 నుండి రూ 6000 వరకు వసూలు చేస్తున్న మట్టి అక్రమార్కుల దోపిడీదారులు మందలపల్లి లోని కొల్లాయికుంటలో సుమారు 1000 ట్రిప్పులకు పైగా మట్టిని దోపిడీ చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో కూడా మండలంలోని పలు గ్రామాలలో, మండల కేంద్రంలో, మట్టి చోరులు దర్జాగా మట్టిని తవ్వకొని విచ్చలవిడిగా అమ్ముకున్న దాఖలాలు కో.కొల్లలు నాటి నుంచి నేటి వరకు సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం పై అధికారులు ఉన్నారా.. లేరా... అనే సందిగ్ధంలో మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మట్టిని దోచుకునే అక్రమార్కులు పలుమార్లు పట్టపగలే విచ్చలవిడిగా మట్టి తోలకాలు కొనసాగిస్తుంటే మట్టి తోలకాలను నియంత్రణ చేయలేని అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కంచే చేను మేసినట్లుగా అధికారుల వైఖరిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి తోలకాలు ఇలాగే కొనసాగితే అడవులలో ఉన్న కొండలను కోల్పోయి పర్యావరణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మట్టి అక్రమార్కులపై కొరడా ఝులిపించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమార్కులపై చర్యలు తీసుకునేలా ప్రజలే పూనుకుంటారని హెచ్చరించారు.

## జానీ... నీ ప్రయాణం ఎటు...

ఇల్లందు సూర్య (మేజర్న్యూస్)–తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ముద్ర పడిన ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా రాజకీయ ప్రయాణం ఎటువైపుకు వెళ్తుందో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అర్థం కాకుండా ఉంది. ఇటీవల కాలం నుండి ఇల్లందు పట్టణంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను అవగతం చేసుకున్నట్లయితే జానీ పాషా టిఆర్ఎస్ పార్టీలో ఉంటారా.. లేదా అన్న అనుమానం పార్టీ కార్యకర్తల్లో రేకెత్తిస్తున్నది. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానానికి 14 మంది కౌన్సిలర్లను ఉసగొల్పి తీరా అవిశ్వాస పరీక్ష రోజు డుమ్మా కొట్టడంతో కౌన్సిలర్లు ఆయనపై మండిపడుతున్నారు. ఇల్లందు పురపాలకం నూతన కార్యవర్గం ఏర్పడ్డ సంవత్సరం తర్వాత నుండి చైర్మన్ ద మ్మలపాటికి వైస్ చైర్మన్ జానీ పాషా లకు మధ్య పచ్చ గడ్డి వేస్తే మండే విధంగా భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అనంతరం జానీ పాషా 14 మంది కౌన్సిలర్ లను కూడగట్టుకొని అప్పటి జిల్లా కలెక్టర్ కు చైర్మన్ పై ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలుసు. అయితే చైర్మన్ పై కత్తి దువ్విన జానీ పాషా మారిన రాజకీయ పరిణామాల మూలంగా కబ్జా చేసిన ఒక గిరిజనుడి భూమిని కాపాడుకోవాలన్న ఆలోచనతో తిరిగి చైర్మన్ గూటికి వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తనను నమ్ముకున్న కౌన్సిలర్లను సైతం నట్టేట ముంచి మోసగించాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**-నిరాశ చెందిన లిక్కర్ వ్యాపారి**

ఇదిలా ఉండగా కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గి చైర్మన్ దమ్మాలపాటి పదవిని కోల్పోతాడని భావించిన పట్టణంలోని ఒక లిక్కర్ వ్యాపారి తన భార్యను చైర్మన్ పీఠం పై కూర్చోబెట్టాలని అనుకున్నాడు. తీరా డీవీ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గకపోవడంతో ఒక్కసారిగా ఆ వ్యాపారి నిరాశకు గురి అయ్యారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పీఠం కోసం కౌన్సిలర్లను రెండు పర్యాయాలు గోవా క్యాంపుకు తీసుకువెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన సంగతి అందరికీ తెలుసు. కాగా చిట్ట చివరకు కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం విషయంలో న్యాయమే గెలుస్తుందన్న నమ్మకంతో ఎలాంటి కంగారు లేకుండా ఆత్మస్థైర్యంతో మౌనంగా ఉన్న చైర్మన్ దమ్మాలపాటికి తాను అనుకున్న విధంగా న్యాయం జరగడంతో కథ ముగిసింది.

**- వైస్ చైర్మన్ జానీ పాషా వివరణ**

**- మహిళా కౌన్సిలర్లను చైర్మన్ అవమానించాడనే వారి వెంట ఉన్నా...**

**- పార్టీ మారే నిర్ణయం తీసుకోలేదు**

ఇల్లందు పురపాలకంలోని తన తోటి కౌన్సిలర్లను చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అవమానిస్తున్నాడని తనతో చెప్పడంతో ఈ విషయంలో మాత్రమే వారికి మద్దతు పలికానని మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా స్పష్టం చేశారు. అయితే చైర్మన్ పై అవిశ్వాస తీర్మాన పరీక్ష రోజున తనకు వ్యక్తిగత పని ఉండటంతో హాజరు కాలేకపోయానని అన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు అన్న ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించగా వ్యక్తిగత కారణాల మూలంగానే తాను పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదని అన్నారు. పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వెళ్లే నిర్ణయం ఇంకా తీసుకోలేదని అన్నారు.

## భద్రాచలం రెండవ వంతెన ప్రారంభించిన కలెక్టర్

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం వద్ద హై లెవల్ వంతెన ప్రారంభించుకోవడం చాలా సంతోష మని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. సోమవారం భద్రాచలం వద్ద 98.45 కోట్లతో గోదావరిపై నిర్మించిన రెండో వంతెనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.3 కిమి పొడవు కాగా ఇందులో 1.25 కిమి పొడవు వంతెన, మిగిలినది అప్రోచ్ రహదారి ఉన్నట్లు తెలిపారు. 7.5 మీటర్లు వెడల్పు తో ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. మొత్తం 37 స్లాబులతో వంతెన పూర్తి అయినట్లు తెలిపారు.శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేయు భక్తులుకు అదనపు వంతెన అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని వంతెన పూర్తి తో రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు తెలిపారు. విజయవాడ నుండి జగదల్పూర్ వరకు ఉన్న రహదారిలో 166వ కిమి వద్ద ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో ఈ వంతెన పనులు ప్రారంభం అయ్యాయని నేడు విజయవంతంగా పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో శ్రీరామనవని, మహా పట్టాభిషేకం మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు ఒకటే వంతెన ఉండటం వల్ల ప్రయాణికులు, భక్తులలకు ట్రాఫిక్ ఇబ్బందులు నుండి విముక్తి లభించిందన్నారు. పెండింగ్ ఉన్న పనులను కూడా సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్, జాతీయ రహదారుల శాఖ ఈఈ యుగంధర్, డిఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో పర్యటించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** సమాచార పౌర సంబంధాల శాఖ, దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు సోమవారం భద్రాచలంలో పర్యటించారు. ఈనెల 17,18న, శ్రీరామనవమి, పట్టాభిషేకం జరగనున్న నేపథ్యంలో భద్రాద్రి రామయ్య కళ్యాణ మహోత్సవాలకు రానున్న భక్తులకు మిథిలా స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లనుఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈనెల 17,18 న,భద్రాచలం దేవస్థానం మిథిలా స్టేడియంలో జరుగుచున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మహోత్సవములు వీక్షించడానికి పోరుగు రాష్ట్రాలు వివిధ ధూర సుదీర ప్రాంతాల నుండి భద్రాచలానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ అన్ని తగు ఏర్పాట్లు చేయాలని భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవికి ఆదేశించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత వైభవం గా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం దక్షిణ అయోధ్యగా బాసిల్లిన మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, మెడికల్, క్యాంపులు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం హెచ్‌టిటిపిఎస్:// భద్రాద్రి



టెంపుల్. తెలంగాణ. గౌట్. ఇన్ వెబ్సైట్ అందుబాటులో ఉందని, భక్తులు టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. భద్రాద్రి రాముని కళ్యాణ వేడుకలు వీక్షించి భక్తులుతరించి పోవాలని స్వామివారి మహిమతో వారి కుటుంబాలు వర్ధిల్లాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, జై శంకర్ భూపాలపల్లి డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ రావు ,ఏఈఓలు రవీందర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ శాలువ కప్పి సన్మానించారు.

## భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 16,17 తేదీల్లో భద్రాచలం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలు,గూడ్స్ వాహనాలు , ఇతర పెద్ద వాహనాలను పట్టణంలో రాకుండా నిషేధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరమైతే తప్ప పట్టణంలో రాకుండా పోలీసువారి ఆంక్షలను గమనిచవలసినదిగా కోరారు. కళ్యాణం,పట్టాభిషేకం కార్యక్రమాల సందర్భంగా మిథిలా స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున ఈ విధమైన నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూఆర్ కోడ్ ను, ఆన్లైన్ లింకు ను రూపొందించడం జరిగిందని తెలియజేసారు. కావునా రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణానికి విచ్చేసే భక్తులు,వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రామనవమి,పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రికొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–ఈ నెల 17వ తేదీన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజున జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలియజేసారు. భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక క్యూఆర్ కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి - ఎంపీపీ పార్వతి



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాల్లో నీటి ఎద్దటి లేకుండా స్పెషల్ ఆఫీసర్లు దృష్టి పెట్టాలని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గ్రామాల్లో ఎక్కడా కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. గ్రామాల్లో సర్పంచులు లేనందున ఆయా గ్రామాల్లో నియమించిన స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాలను సందర్శించి అక్కడున్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లంక విజయలక్ష్మి, సంగొండి వెంకట కుమారి, ఎంపీడీవో బి అశోక్, అన్ని శాఖల అధికారులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు చేసిన బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాల్ని సోమవారం బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సందర్శించి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివాలయ ప్రాంగణంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే రంగ కిరణ్, మండల అధ్యక్షులు ఈడూరి బాల కిరణ్ శర్మ,, పార్టీ నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీల సమస్యలను తెలుసుకునేందుకు సోమవారం ఇల్లందు మండలం రొంపేడులో ఉపాధిహామీ కూలీల వద్దకు వెల్లిన భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కుసారంగపాణి,అఖిల భారత రైతు, కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లానాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో జీవనం కొరకు పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ 750 ల కూలి ఇవ్వాలని,పని ప్రదేశంలో మంచినీరు, టెంటు,వైద్య సదుపాయం కల్పించాలని,పలుగు పార,తట్టలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈపథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్యాల అప్పయ్య, వాంకుడోత్ లాల్ సింగ్, పాదం మల్లేశ్వరి, సంపత్, రవి, కిషోర్, మల్లేశ్వరరావు, రాధ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

-భారీగా తరలివచ్చిన ప్రజలు
-వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం





గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల, ఎల్వీ ప్రసాద్ నేత్రా వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా దేశవ్యాప్తంగా వందలాది కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. మారుమూల ప్రాంతమైన గుండాల గ్రామంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ వారు ఈ చక్కటి కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కంటి వైద్య శిబిరం ద్వారా 400 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా 150 మంది ఆపరేషన్లకు అర్హులుగా గుర్తించి ఎల్వి ప్రసాద్ నేత్ర విద్య వైజ్ఞాన సంస్థకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చక్కటి కార్యక్రమం నిర్వహణకు తోడ్పడిన ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి గుండాల మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ మహమ్మద్ మహమూద్ రూ 20వేల విలువచేసే ఐ డ్రాప్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానాల వెంకటేశ్వర్లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ కార్యదర్శి కోశాధికారులు పుల్లఖండం ఉపేందర్ రావ్, అనుములు వెంకటేశ్వరరావు,ఆర్యవైశ్య సంఘ నాయకులు గౌరీశెట్టి శ్రీనివాస్,కేశెట్టి ఖాదర్ బాబా,రాజేశ్వరరావు, వివి సుబ్బారావు, గుమ్మడవెల్లి



వెంకట నరసింహారావు, మానాల నారాయణమూర్తి, గౌరిశెట్టి చిన్న సత్యనారాయణ,పల్లపోతు వాసు,పల్లపోతు సాయిబాబా, పల్లెర్ల చంద్రశేఖర్, ఎల్.వి.ప్రసాద్ వైద్య సిబ్బంది దేవి, చందర్రావు చౌదరి, సాయి తేజ, అరుణ కుమారి, రఘు, సుహానా, జ్యోతి, స్వర్ణలత, సిబ్బందితో పాటు ఆర్ఎంపి వైద్యులు సత్యం, మహమూద్, గొల్లపల్లి రమేష్, కోడూరి భాస్కర చారి, సతీష్, గుండాల గ్రామ ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నామాను అత్యధిక ఓట్లతో గెలిపిద్దాం

**-కార్యకర్తల సమావేశంలోఎంపీ వద్దిరాజు, నామ, వనమా, తాతా మధుల**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )– ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా గెలుపు కోసం కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు , ఎంపీ రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నామా నాగేశ్వరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే తెలంగాణని అభివృద్ధి చేసింది కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని కానీ ఏ ఒక్కటి అమలు పరచలేదన్నారు. ప్రజలు వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, మోసపోయారని, రాబోయే ఎన్నికలకు మన నాయకులు ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ కు ఓటే వేయమని తెలియజేసి కాంగ్రెస్ నాయకుల మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియజేయలని పిలుపు నిచ్చారు. తాను ఎంపీగా ఉన్న టైంలో రూ 8,500 కోట్లు తెలంగాణకు అభివృద్ధి చేశానని, తాను వనమా పాల్వంచలో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ ఎలక్షన్లో ప్రజలు టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి ప్రజలను గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.



అనంతరం తాత మధు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు ఈసారి కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే మీరు ఏమి ఇచ్చారు.. ఏం చేశారు అని నిలదీయండని ప్రజలకు సూచించారు. సింగరేణి ని బిజెపి ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తే కేసీఆర్ అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో నీళ్లు లేవు.. నిధులు లేవు ప్రజల కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నామా నాగేశ్వరావుకి ఓట్లు వేసి గెలిపించి పార్లమెంటుకి పంపిస్తే తెలంగాణకు ప్రత్యేక పాత్ర పోషించి అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు, పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్,రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు,కాంపెల్లి కనకేష్,ఎంపీపీ మడివి సరస్వతి,కనగాల బాలకృష్ణ, మేడిద సంతోష్ గౌడ్,మల్లెల రవిచంద్ర,భూక్యా చందు నాయక్,పాల్వంచ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, (ఎస్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు )భూక్యా వీరన్న, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న జీతం, సమ్మర్ హాలీడేస్ ఇవ్వాలి

-అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ
-సిడిపిఓ కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రం అందజేత



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– అంగన్వాడీ టీచర్ లకు పెండింగ్ లో ఉన్న జీతం, సమ్మర్ హాలిడేస్, పెండింగ్ బిల్స్ ఇంటి అద్దె లు, గ్యాస్, తదితర బిల్స్, సమ్మె కాలం వేతనం ఇవ్వాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ కోరారు. సోమవారం ఏఐటి యూసినాయకులు అంగన్వాడీ ల సమస్యలపై సిడిపిఓ కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రం అందించారు.అనంతరం అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్ కు రూ 2 లక్షలు, హెల్పర్స్ కు రూ 1లక్ష, అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన వారికి వి ఆర్ ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, అసోసియేషన్ నాయకులు శ్రీలత, రమాదేవి, విజయలక్ష్మి, కరుణ, రమణ, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 న జరిగే మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –ఈనెల 20న జరగబోయే మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షలను విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని జిల్లా ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యు హరీష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సీపీఐ భవనం లో సోమవారం ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మోడల్ ఎమ్ సెట్, నీట్ పరీక్షలు నిర్వహించనున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే ఎం సెట్,నీట్ పరీక్షలను ఎదుర్కొనేందుకు ముందుగా నిర్వహించే మోడల్ పరీక్ష ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. పరీక్ష రాయదలుచుకున్నవారు ఏఐఎస్ఎఫ్ ఇల్లందు కార్యాలయంలో వారి పేర్లను లేదా వారికి సంబంధించిన కళాశాల వద్ద వారి పేర్లను నమోదు చేసుకోనీ రూ 100 ల పరీక్ష ఫీజు చెల్లించవలసిందిగా అయన కోరారు. వివరాలకు యు హరీష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ 9177193153, ఇల్లందు మండల కార్యదర్శి ఎన్ సాయి 9550199598 సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్ విజయ్ ఆకాష్ రాకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి వెంకటేశ్వర్లుదశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే లు

అశ్వాపురం,సూర్య(మేజర్న్యూస్)– రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క వ్యక్తిగత సహాయకులు బండారి సతీష్ కుమార్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు.సోమవారం వారి దశదినకర్మల కార్యక్రమంలో ఎమ్మెలేలు పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ వారి నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈకార్యక్రమంలో డిసీసీబీ డైరెక్టర్ ఉమ్మడి ఖమ్మంజిల్లాతుళ్ళూరి బ్రహ్మయ్య, బూర్గంపహాడ్ మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలి

### రాష్ట్రంలో బీజేపీని ఓడించాలి

### సిపిఎం నేత మాచర్ల భారతి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి చలమాల సూర్యనారాయణ భవనంలో కండె సత్యం అధ్యక్షతన సోమవారం ని సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో దేశంలో మతోన్మాద బీజేపీని అవకాశవాద శక్తులను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. త్యాగల కోట భువనగిరి లో ఎర్రజెండా ఎగురావేసెందుకు కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయాలనీ చూసిందని దీనికి వ్యతిరేకం గా రైతులు ఏడాది పాటు పోరాటం తో చట్టాలను వెనక్కి తీసుకుందాని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని, దేశం లో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని ప్రజలు ఈ పోరాటం లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ లో బీజేపీ ప్రమాదం ముంచుకోస్తుందని మతోన్మాద వాతావరణాన్ని సృష్టించటానికి ప్రయత్నం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, మండల కమిటీ సభ్యులు కండె సత్యం, నరసింహారావు, గుడిమెట్ల బాబు,భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో పలువురు చేరికలు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ సమక్షంలో రఘునాథపాలెం ఎం.పి.పి.భూక్యా గౌరిలాల్య, భానోత్ భీమాల ఆద్వర్యంలో జీ.కే బంజర గ్రామ నాయకులు టి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు భాణోత్ బాలాజి, బాదావత్ రవి, ఇరుకు రామయ్య, భూక్యా పరమయ్య, మాలోత్ హట్యా, మాలోత్ రమేశ్ లకు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మహ్మద్ జావేద్ లు కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు భూక్యా శ్రీను, మాలోత్ నారాయణ, బోడా లాల్ సింగ్, పెనుగొండ రాజు, బోడా భావ్ సింగ్,భానోత్ చిన్నా, రాము, బోడా సంతు, భానోత్ పరుశురాం,, శివ్లా లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన




**కల్లూరు ఏప్రిల్15(సూర్య న్యూస్):**

మండల పరిధి హనుమాతండా పంచాయతీ లక్ష్మా తండాలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ గురించి కల్లూరు వైద్య అధికారి డా. నవ్యకాంత్ ఆదేశాలమేరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ రామారావు మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు గురించి వివరించి, వడ దెబ్బ తగిలిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించినారు. రైతులు కూలీలు పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నెత్తికి టోపీ లేదా గొడుగు ధరించాలని, వెంట తగినన్ని తాగునీరు తీసుకువెళ్లాలని, ఎండకు శరీరంలో ఉన్న నీరు చెమట రూపంలో బయటకు వస్తుందని,చెమట ద్వారా ఖనిజ లవణాలు కోల్పోవడం జరుగుతుందని,మరల వాటిని ఉప్పు పంచదార కలిపిన నీరు, కొబ్బరి నీరు,ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా



వడదెబ్బ తగలకుండా నివారించవచ్చని, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఉదయం 11 గంటల లోపు , సాయంత్రం నాలుగు గంటల తర్వాత వెళ్లాలని సూచించారు.

**వడదెబ్బ లక్షణాలు**

జ్వరము, వాంతులు, విరోచనాలు, దాహం వేయడం, మొదలగు లక్షణాలు కనిపించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, పద్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరీష్ కూలీలు తరితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూ || మం || కరుణగిరి కేంద్రియ విద్యాలయం రోడ్ వైఎస్ఆర్ సీపీ ఆఫీస్ ను ఆనుకొని ఉన్న ఖాళీ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును ఖమ్మం నగర అధ్యక్షులు పిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్ మరియు ఆర్ జీపి ఎస్ రాష్ట్ర ఇంఛార్జి కిరణ్ ముగబసవ్ లు టాస్ వేసి మొదటి మ్యాచ్ను ప్రారంభించారు . అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని , కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు . క్రీడలలో గెలుపు ఓవటములు సహజమని , గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు . యువత విద్యతో పాటు క్రీడలలో కూడా ముందుండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ , జహీర్ , ఆరీఫ్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే 26 ఫిబ్రవరి నుండి 1 మార్చి వరకు చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ తయారీ, స్లోగన్ రైటింగ్ తదితరాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టర్ తయారీ విభాగంలో ఖమ్మం జిల్లా వరంగల్ క్రాస్ రోడ్ లోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని సఫురా, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందారు. ఇట్టి బహుమతికి సంబంధించి సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సఫురా కి అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




## రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలం గణేశునిపాడు, కల్లూరు మండలం చౌడారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, నీడ కొరకు షామియాన లు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్ పోస్ట్ అధికారులకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.



# హిస్టరీ షీట్స్ ఓపెన్ చేస్తాం

**4గురు అరెస్ట్ ,పరారీలో 10 మంది**

**రూ.13,260 స్వాదీనం,రూ.7లక్షల బ్యాంక్ ద్వారా బదిలీలు**

**బెట్టింగ్,పేకాట,కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

**సమాచారమివ్వండి ఆట కట్టిస్తాం**

**ఏ.సి.పి రఘు**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

క్రికెట్ బెట్టింగ్,కోడి పందాలు,పేకాట వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, అటువంటి వారిపై హిస్టరీ సీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు కల్లూరు ఏ.సి.పి ఏ.రఘు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.సి.పి మాట్లాడుతూ శనివారం,13.04.2024 రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో సత్తుపల్లి పోలీసు వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిదిలోని సత్యంపేట గ్రామం లో గల ఏగోటి పెద్దిరాజు కొబ్బరి తోటలో కొందరు వ్యక్తులు డబ్బులు పణంగా పెట్టి క్రికెట్ బెట్టింగ్ నడుపుతున్నారని సమాచారం మేరకు సత్తుపల్లి టౌన్ సి.ఐ కిరణ్, టాస్క్ ఫోర్స్ సి.ఐ రామకృష్ణల ఆద్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్ళగా ఆకుల శేఖర్, ఆకుల వెంకి అలియాస్ వెంకటేశ్వరరావు , ఇద్దరు మైనర్లు లు సెల్ ఫోన్ లలో క్రికెట్ చూస్తూ, లాప్ ట్యాప్ నందు క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహిస్తుండగా వారిని పట్టుకుని విచారించగా వాళ్ళలో మైనర్లైన ఇద్దరు ఏగోటి పెద్దిరాజు నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్ లకు అసిస్టెంట్ గా చేస్తున్నామని ,మిగిలిన ఇద్దరు క్రికెట్ బెట్టింగ్ ఆడువారని తెలిపారని , వారి ని అదుపులోకి తీసుకుని విచారణ చేశామన్నారు.అదేవిధంగా 14.04.2024 తెల్లవారు జామున 04:15 గంటలకు సత్యంపేటలోని ఏగోటి పెద్దిరాజు కొబ్బరి తోట వద్ద నిందితులు ఆకుల శేఖర్ తండ్రి సోమరాజు(36)సంలు, వడ్డెర, వ్యవసాయం ,వడ్డెర బజార్, అశ్వారావుపేట.ఆకుల వెంకటేశ్వరావు అలియాస్ వెంకీ తండ్రి వెంకన్న (45)వడ్డెర, తాపీ పని,వడ్డెర బజార్, అశ్వారావుపేట, ఇద్దరు మైనర్లు లను అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్ట్ చేసి వారి వద్ద నున్న డెల్ కంపెనీ కి చెందిన లాప్ ట్యాప్,4 సెల్ ఫోన్స్ ,రూ.13.260 నగదు ,ఒక నోట్ బుక్ స్వాదీనం చేసుకోవటం జరిగిందన్నారు.

**పేకాట రాయుళ్ళ అరెస్ట్**

మండల పరిదిలోని చంద్రాయపాలెం,రేగళ్ళపాడు గ్రామాల మధ్య గల అటవీ ప్రాంతం లో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్,పోలీస్ ల సంయుక్త దాడిలో పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను అరెస్ట్ చేశామని,పరారీలో మరికొంత మంది ఉన్నారని, అరెస్టైన వారి వద్ద నుండి రూ.39 వేల రూపాయల నగదు,8 సెల్ ఫోన్లు,5 బైక్ లను స్వాధీనం చేసుకుని కేస్ నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రశాంత వాతావరణం లో పవిత్ర రంజాన్ మాసాన్ని ముగిసినందున సీ పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన మస్జిద్ కమిటీ అధ్యక్షులు

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకొని సహకారం అందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మస్జిద్ కమిటీలు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రషీద్ ,అలీ ఖాన్, అఫ్సర్, అజీజ్,అబ్దుల్ రెహ్మాన్, అఫ్జల్, మన్నాన్, మహబూబ్, షరీఫ్, హకీమ్, ఫరీద్ ఖాద్రి, మదార్, హిదయ తుల్లాసబ్, షాబుద్దీన్, బడేసాబ్, సలీమ్, ఇషాక్, జానీ, తది తరులు పాల్గొన్నారు.





# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు



**100 ఎకరాలు ఆక్రమణకు గురైన సుబ్లేడు చెరువు**

**గత ప్రభుత్వ హయాంలో భూములు కబ్జాకు గురి**

**నిద్ర మత్తు వీడని రెవిన్యూ శాఖ అధికారులు**

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 15 ( సూర్య న్యూస్ )**

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురి అయ్యాయి ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకొని ప్రభుత్వ భూములకు రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో రెవిన్యూ అధికారులు నిద్రమత్తులో ఉండటం ప్రభుత్వ భూములు కాపాడటంలో విఫలమయ్యారు. మండల పరిధిలోని సుబ్లేడు రెవెన్యూలో సర్వేనెంబర్ 605 న ఉన్న చెరువు విస్తీర్ణం 262 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవెల్ 400 ఎకరాలు కాగా ఒక్క సుబ్లేడు చెరువులోనే 100 ఎకరాల భూమి ఆక్రమణకు ఆక్రమణకు గురికావడంతో చెరువులోకి కాల్వ ద్వారా వచ్చే నీళ్లు కూడా రావటం లేదని స్థానికులు చెప్తున్నారు మాదిరిపురం 189 సర్వే నెంబర్ బచ్చోడు 357 సర్వే నెంబర్లతో పాటు పిండిప్రోలు హస్నాబాద్ కాకరవాయి సుబ్లేడు పాతర్లపాడు కొక్కిరేణి తిమ్మకపేట బీరోలు పైనంపల్లి మేడిదపల్లి గ్రామాలలో 100 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యకాంతానికి గురి అయ్యాయని స్థానికులు చెబుతున్నారు.గతంలో నిరుపేదలకు వారి జీవనోపాధి కోసం ప్రభుత్వం వ్యవసాయం చేసుకునేవారికి ప్రభుత్వం భూములను పంచింది కానీ అట్టి భూములు నిరుపేదల నుండి భూ కబ్జా వారు తప్పుడు దృవపత్రాలతో లాక్కున్నారు మాదిరిపురం స్టేజి సమీపంలో 189 సర్వే నెంబర్లు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు భూ కబ్జాదారులు ప్లాట్లుగా చేసి ప్రభుత్వ భూములను తప్పుడు దృపత్రాలు సృష్టించి ఒక సర్వే నెంబర్ పై మరొక సర్వేనెంబర్ సృష్టించి ఒక ప్లాట్ నలుగురికి ఐదుగురికి విక్రయించిన సంఘటనలు ఉన్నాయి గత అసెంబ్లీ ఎన్నికల ముందు తిరుమలాయపాలెం లో పర్యటించిన మాజీ మంత్రి నేటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆక్రమణకు గురైన భూములు ఉంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆక్రమణదారులను హెచ్చ రించారు చేసుకుంటుందని కాయకష్టం చేసుకుని రూపాయి రూపాయి కూడా పెట్టి అక్కరకి వస్తుందని భూమిని కొనుగోలు చేసిన నిరుపేదలను ప్రభుత్వ భూములు అమ్మి నిలువునా ముంచారు భూములు కొనుగోలు చేసిన పేదలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. పలు గ్రామాల్లో చెరువు శిఖం భూములను కొందరు ఆక్రమించుకొని ఆక్రమించుకున్నారు మరికొన్ని గ్రామాల్లో దేవుడు ఇనాం భూములు కూడా కబ్జా గురయ్యాయి ఈ భూములన్ని గత ప్రభుత్వ ఆయాంలో సాదా బైనమా పేరుతో రాజకీయ నాయకులు అధికారులను ప్రలోభబెట్టి పెట్టి ప్రభుత్వ భూములను పట్టాలు చేయించుకున్నారు. మండలంలో ఎంతోమంది రైతుల పట్టా భూములను మరొకరి పేరు మీద అట్టి భూములు మార్చడం ద్వారా నిరుపేదలు భూములు కోల్పోయారు భూమి వ్యవసాయం చేసుకుంటున్న వారి పేరు మీద భూమి లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బంధువు రైతు బీమా పెట్టుబడి సహాయం కోల్పోతున్నారు. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వటం లేదు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కాపాడడంతోపాటు ధరణిలో మార్పులు చేసి భూములు కోల్పోయిన రైతులకు భూములు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురి అయ్యాయి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తెలిపారు మండలంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ దేవాదాయ చెరువు శిఖం ఇనాం భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# నిర్లక్ష్యపు నీడలో పొన్నెకల్లు ఎస్సి కమ్యూనిటీ భవన నిర్మాణం.!

**నాడు తుమ్మల హయాంలో**

**శంకుస్థాపన నేడు నిరాదరణకు**

**నిలువెత్తు సాక్షీభూతం**

**ఈ నిర్లక్షానికి కారణం ఎవరు?**

**పాలకుల అలసత్వమా ?**

**అధికారుల నిర్లక్ష్యమా ?**

**కాంట్రాక్టర్ వైఫల్యమా ?**

**ప్రశ్నించలేని ప్రజలా ?**

**ఎవరు కారణం? కారణం ఏదైనా**

**నిర్లక్ష్యానికి ఫలితం అనుభవించేది.**

**ప్రజలే కదా..**


**పాలేరు ప్రతినిధి (సూర్య మేజర్ న్యూస్)**

పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్టేట్ ఎస్సి, కమ్యూనిటీ డెవలప్మెంట్ 2017/18 నిధులనుండి దాదాపు రూ.7లక్షల 50 వేల రూపాయలు అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఆయన హయాంలో నిర్మాణ పనులు కొంతమేరకు జరిగినప్పటికీ ఆయన ఓటమి తరువాత ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు..తయారైంది. పాలకుల అలసత్వానికి అధికారుల నిర్లక్ష్యం తోడైతే ఫలితం ఇలానే ఉంటుందని, ఎస్సీ కమ్యూనిటీ నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతి చూసి ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇది అంత జరిగిన, ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఎన్నో సార్లు విన్నవించగా ఇంత వరకు కూడా స్పందించలేదు.పత్రికలలో వచ్చిన కూడా అధికారుల తీరుమారలేదని స్థానిక జనం వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు. ఎస్సీ కమ్యూనిటీ భవన్ వెంటనే పూర్తి చేయాలి. ఎస్సి కమ్యూనిటీ భవన్ నిర్మాణంలో జరిగిన అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం కమ్యూనిటీ భవన్ మందు బాబులుకు అడ్డగా మారిపోయింది. ఇక్కడ గ్రామంలో ఉన్న చెత్త మొత్తం ఇక్కడే వేస్తున్నారు. ఇప్పటికి అయిన అధికారులు స్పందించాలి. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పూర్తి కాకుండా ఉన్న కమ్యూనిటీ భవనాలను ప్రజాపాలన లో నిర్మాణం పూర్తి చేయాలి. అలాగే గత ప్రభుత్వంలో నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.





## సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి






పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– విజయవాడలో ని బుక్ ఫెస్టివల్ హాలులో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పాల్వంచ కు చెందిన కార్టూనిస్ట్ ప్రత్యేక జ్యురి బహుమతి అందుకున్నారు. ఉగాది సందర్భంగా విశాఖ కు చెందిన విశాఖ కార్టూనిస్ట్ ఫోరమ్ ఈ కార్టూన్ పోటీని నిర్వహించినది. ఆంధ్రా, తెలంగాణ నుంచి దాదాపు 70 మంది కార్టూనిస్ట్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రీ వెడ్డింగ్ షూట్ గురించి సుభాని గీసిన కార్టూన్ పలువురిని ఆకట్టుకుంది. విశాఖ కార్టూనిస్ట్ ఫోరమ్ సభ్యులు లాల్, టి ఆర్ బాబు, రామశర్మ, ప్రముఖ కార్టూనిస్ట్ లు సరసి, బాచి, నాగిశెట్టి, మహిళ కార్టూనిస్ట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### – పినపాక ఎంపీడీఓ రామకృష్ణ

**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) –** గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పనులను, అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. సోమవారం పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు,పంచాయతీరాజ్, ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీకూలీల ఆధార్ సీడింగ్‌ను 100% పూర్తి చేయాలని సూచించారు . గ్రామాల్లో ఇంటి పనులు వసూలు 100% పూర్తి చేయాలన్నారు. నర్సరీలను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠధామం, మొక్కల పెంపకం, పారిశుధ్యం, తదితర పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేలా ఉపాధిహామీ పనులు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఇ అండ్ యం)



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఇ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు ఇల్లందు ఏరియా నందు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు ఏరియా వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించే ముందు వారు ఇటీవల అనారోగ్యంతో మరణించినటువంటి ఎంవీఎల్ నరసింహారావు ఇంజనీర్ వారి ఆత్మకుశాంతి చేకూర్చాలని మౌనం పాటించారు. తదుపరివారు అధికారులను ఉద్దేశించి వారి ఆరోగ్యం, కుటుంబ సంరక్షణ బాధ్యతను పట్టించుకోవాలని తెలియజేశారు. అనంతరం వారు ఏరియాలోని 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను తనిఖీ చేసి రోజువారు విద్యుత్ ఉత్పత్తి, ప్లాంట్ నిర్వహణ, గ్రాస్ కటింగ్, మాడ్యులర్ క్లీనింగ్, ఇన్వర్టర్ రూమ్, బ్యాటరీ బ్యాంకు, ట్రాన్స్ ఫార్మర్, ట్రాన్స్ మిషన్ లైన్స్ పరిశీలించి గ్రిడ్ కు అనుసంధానం, రోజువారి విద్యుత్ ఉత్పత్తి తదితర వివరాలను సంభందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జి.యం జాన్ ఆనంద్, ఎస్ ఓటు డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డి.జి.యం (ఇ అండ్ యం) విజయశేకర్‌బాబు, ఇతర అధికారులు క్రిస్టఫర్, దిలీప్‌కుమార్, వీరునాయక్, నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్వారిగూడెంలో నూతనంగా ఫ్యాన్సీ షాప్

### – ప్రారంభించిన జడ్పీటీసి పైడి వెంకటేశ్వరరావు..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అభిమాని సీమకుర్తి దుర్గాప్రసాద్ జ్యోతిల నూతన డీజే బర్మాబజారు ఫ్యాన్సీ షాపును జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల ప్రాంతంలో కనివిని ఎరుగని రీతిలో పరిసర ప్రాంతాల ప్రజలకు కుటుంబంలో ఉపయోగపడే అన్ని రకాల వస్తువులను ఫ్యాన్సీషాపులో ఏర్పాటు చేయడంపట్ల జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దుకాణం యజమాని దుర్గాప్రసాద్, జ్యోతిలను అభినందించారు. మండల ప్రజలు దుకాణం యజమానుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి పైడి కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, రెడ్డిమళ్ల నాగయ్య, భద్రం, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలపై పిఓకు వినతి



అశ్వారావుపేట రూరల్, (మేజర్‌న్యూస్)–అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లకు గ్రాడ్యూటీ చట్టం పగడ్బందీగా అమలు చేయాలని, పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పిఓకి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 10 ప్రకారం 65 సంవత్సరాలు నిండిన టీచర్లకు రూ.1లక్ష, హెల్పర్‌లకు రూ.50వేలు చెల్లిస్తామని జీవోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయటం దురదృష్టకరమని అన్నారు. గత సంవత్సరం అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని 24 రోజుల పాటు నిరవధిక సమ్మె సందర్భంగా నాటి మంత్రులు టీచర్‌లకు రూ.2లక్షలు, హెల్పర్‌లకు రూ.1లక్ష, 60 సంవత్సరాల దాటిన వారికి వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని కొత్త జీవో ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నాటి పరిణామాలను దృష్టిలో పెట్టుకోకుండా మెమో నంబర్ 1334 ఐసిడిఎస్ 1/ 2024 తేదీ03.04.2024 ను తీసుకువచ్చారని దీనిని తక్షణమే ఉపసంహరించుచుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, 60 సంవత్సరాలు తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు పోర్టు ఫోలియో జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ కార్యవర్గం



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలంగాణ హైకోర్టు జస్టిస్ యన్వి.శ్రావణ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్టుపోలియో జడ్జి ను సోమవారం తెలంగాణ హైకోర్టు లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కొత్తగూడెం కోర్టు లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా పోర్టు ఫోలియో జడ్జీ స్పందించారని లక్కినేని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎంయస్ఆర్ .రవి చంద్ర, లైబ్రరీ సెక్రటరీ మహ్మద్ సాదిక్ పాషా, ఏ.కరుణకర్, యస్.ప్రవీణ్, డి.రవి కుమార్ ,మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తి కి రెండు రోజులు జైలు శిక్ష



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అతిగా మద్యం సేవించి, వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (ఫుల్ అడిషనల్ చార్జి స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ) బత్తుల రామారావు జైలు శిక్ష విస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ తన సిబ్బంది తో జగన్నాధపురం సెంటర్లో 2024 మార్చ్ 22 న వాహన తనిఖీ నిర్వహిస్తుండగా బూర్గంపాడు మండలం ఇరవైండి కి చెందిన ఆరేం వెంకటేశ్వర్లు అతిగా మద్యం త్రాగి ట్రాక్టర్ డ్రైవ్ చేస్తూ వస్తుండగా, ట్రాక్టర్ డ్రైవర్ ను ఆపి పరీక్షించగా అతిగా మద్యం సేవించినట్లు రుజువుగా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో అరేం వెంకటేశ్వర్లు తన నేరం అంగీకరించగా రెండు రోజులు కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పాల్వంచ రూరల్ కోర్ట్ పి. సి. (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి నరేందర్ సహకరించారు.

### అఖిల భారత యస్.సీ.,యస్.టీ హక్కుల పరిరక్షణ సంఘం భద్రాద్రి జిల్లా ఇంఛార్జి గా కాల్వ భాస్కర్ రావు నియామకం

**–విలేకర్ల సమావేశంలో వెల్లడించిన సెక్రటరీ ఆఫ్ జనరల్ రాసూరి చంద్రశేఖర్.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– అఖిల భారత యస్.సీ.యస్ టీ హక్కుల పరిరక్షణ సంఘం కమిటీల కాలపరిమితి ముగిసినందున మరలా నూతన కమిటీల నియామకం కోసం కసరత్తు చేస్తున్నామని దానిలో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రస్తుతం సంఘంలో సెంట్రల్ కమిటి సెక్రటరీ గా పాల్వంచ పట్టణానికి చెందిన కాల్వ భాస్కర్ రావును ఇంఛార్జి బాధ్యతలను సంఘ అధ్యక్షుడు మురళీధర్ రావు ఆదేశాల మేరకు, సెక్రటరీ ఆఫ్ జనరల్ రాసూరి చంద్రశేఖర్ కాల్వ భాస్కర్ రావు ను నియమిస్తున్నాని పాల్వంచ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. సంఘ బలోపేతానికి కృషి చేయాలని వెల్లడించారు. జిల్లాలో మండల,పట్టణ కమిటీలతో పాటు నియోజకవర్గ కమిటీలు కూడా ఏర్పాటు చేయాలని భాస్కర్ కు తెలియచేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కాల్వ భాస్కర్ రావు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అనతి కాలంలోనే నెరవేర్చు తాని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో సంఘం సెక్రటరీ ఆఫ్ జెనరల్ రాసూరి, తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో తాండ్ర వినోద్ రావుకు జన నీరాజనం

**బీ రోడ్డు పొడవునా స్వాగతం**
**-అది-సొంత బిడ్డపై అమ్మ చూపే ప్రేమ...**
**-అది-కొడుకుపై నాన్న చూపే అనురాగం....**
**-అది-ప్రాణ స్నేహితుడిపై ఖాస్ దోస్త్ చూపే అభిమానం...**









అశ్వారావుపేట,సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేటలోతాండ్ర వినోద్ రావుకు జన నీరాజనం... రోడ్డు పొడవునా స్వాగతం... అది-సొంత బిడ్డపై అమ్మ చూపే ప్రేమైన ... అది-కొడుకుపై నాన్న చూపే అనురాగమైన ....అది-ప్రాణ స్నేహితుడిపై ఖాస్ దోస్త్ చూపే అభిమానం.. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అశ్వరావుపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి సోమవారం లభించిన అపూర్వ ఆదరణ ఇదీ! తమ తిమ్మంపేట బిడ్డ మోడీ సైనికుడిగా తమ గడ్డపై అడుగుపెట్టిన ప్రతి క్షణాన్ని ప్రజలు అపూర్వంగా మలిచారు. ఎండను సైతం లెక్కచేయకుండా వినోద్ రావు ప్రచార వాహనానికి రెండు వైపులా నిల్చుని స్వాగతం పలికారు. తమ సొంత మనిషి తమ ప్రియతమ నేత మోడీ ప్రతినిధిగా పార్లమెంట్ లో అడుగుపెట్టాలన్న తపన వారిలో స్పష్టంగా కనిపించింది. ఉదయం చంద్రుగొండ లోకి అడుగుపెట్టగానే అసెంబ్లీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మండల అధ్యక్షుడు భోగి కృష్ణ , ఇతర నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని మంగళహారతులతో స్వాగతం పలికారు. నృత్యాలతో కోలాహలం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ ఇతర ముఖ్య నేతలు వెంటరాగా వినోద్ రావు ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట మీదుగా అశ్వరావుపేట పట్టణంలోకి ప్రచార యాత్ర చేరుకునేసరికి సాయంత్రం అయ్యింది. అక్కడి కార్యకర్తలు, ఓటర్లు భారీ ఎత్తున బైకులతో స్వాగతం పలికారు. ముఖ్య వీధుల గుండా ప్రచారం చాలా సందడిగా సాగింది. అడుగడుగునా లభించిన ఆదరణకు పులకించిన వినోద రావు మాట్లాడుతూ-దేశంలో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే బీజేపీ సిద్ధాంతమని చెప్పారు. దశాబ్దాల తరబడి ఏలిన కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, పేదరికం తిష్ఠ వేసిందని అన్నారు. విద్యుత్ సరఫరా లేక, కట్టెల పొయ్యిల మీద వంటచేసే దుస్థితి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చేదాకా ఉందని అయన చెప్పారు. అన్ని విధాలుగా దేశాన్ని దౌర్భాగ్యంలోకి నెట్టివేశారని, ఈ పరిస్థితి సవరించడానికి మోడీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం పాలవుతున్న మాతృమూర్తుల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉజ్వల గ్యాస్ పథకం కింద ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ ఇచ్చిన ఘనత మోడీ దన్నారు. పదేళ్లు పాలించిన బీ ఆర్ ఎస్ ప్రజల బంగారు కలలను నిర్వీర్యం చేసిందని చెప్పారు. ఎక్కడైతే బీజేపీ ప్రభుత్వం లేదో అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పథకాలను స్టిక్కరింగ్ చేసుకునే తమవిగా ప్రచారం చేయడమో, ఉన్న అద్భుత పథకాలను నీరుగార్చడమో చేశాయని అయన ఆరోపించారు. ఖమ్మం ఎంపీగా అన్ని పార్టీలకు అవకాశాలు ఇచ్చిన ఓటర్లు, ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'తనకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపితే నేను మీ కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. దేశ భద్రత కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి," అని కోరారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కోసం తనకొక మంచి విజన్ ఉందని అయన చెప్పారు. తనను ఆదరించిన ప్రజలకు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహా పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన కొత్తగూడెం సగర సంగం





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు 9వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళ హారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు. జిల్లా అధ్యక్షులు కొడిపాక మల్లేశం సగర ఆధ్వర్యంలో వందలాది మంది సగరులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి కొత్తగూడెం పట్టణంలో పాదయాత్రను కొనసాగించారు. జైశ్రీరామ్.. జై భగీరథ.. జై సగర.. సగరుల ఐక్యత వర్ధిల్లాలి.. అనే నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముని వారసులుగా తాము భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ప్రతి ఏటా సమర్పించే ఆనవాయితీని ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రారంభ సంవత్సరం కావడంతో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇక ప్రతి ఏటా సగరులం భద్రాచలం కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను, వడిబియ్యం అందజేయనున్నామని తెలిపారు. 17వ తేదీన జరగనున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సగరులు సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా సగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు కృష్ణ సగర, గుంటి మల్లేష్ సగర, రమణయ్య సగర, కనుగుల లక్ష్మీనారాయణ సగర, స్వరూప సగర, రాధిక సగర తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాం

**– తాగునీటి సమస్య తాగునీటి సమస్య ఉంటే నేరుగా తెలియజేయండి**

**– వలస ఆదివాసి గ్రామం పిట్టతోగు గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –ఎండలు ఈ వేసవిలో ఎక్కువగా ఉన్నందున తాగునీటి సరఫరా కు ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. సోమవారం ఆయన పినపాక మండలం కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం పిట్టతోగు గ్రామాన్ని సందర్శించారు. అక్కడ వలస ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు నవ తెలంగాణ పినపాక ప్రతినిధి ద్వారా తెలుసుకున్న ఆయన నవతెలంగాణ పినపాక రిపోర్టర్ శ్రీరామ్ బృహస్పతి, గిరిజన సంఘం నాయకులు ముడివి రమేష్ తో కలిసి గ్రామంలో సమస్యలను పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్ల కు పైగా మండుటెండలో నడుస్తూ వెళ్లి గ్రామాన్ని చేరుకున్న ఆయన అక్కడ తాగు రెడ్డి సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్లు నడిచి ఒక చెలిమ ద్వారా నీటిని తెచ్చుకుంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ నీరు సురక్షితమా కాదా వెంటనే పరీక్షకు పంపాలని సెక్రటరీని ఆదేశించారు. అనంతరం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పాత పౌర్ణమి పరిశీలించారు. సోలార్ బోర్డ్ లు సైతం పగిలిపోయి ఉండడంతో కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం అక్కడ వారు స్వయంగా ఏర్పాటు చేసుకున్న చిన్నారుల అంగన్వాడిని పరిశీలించారు. తోలెం శ్రీను అనే సామాజిక కార్యకర్త ఉచితంగా వారికి విద్య అందిస్తున్నారని తెలుసుకొని ఆయనను అభినందించారు. రెండు రోజుల్లో వారికి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేశారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తమ గ్రామ సమస్యలను జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం దుగినేపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ విధులను సక్రమంగా నిర్వహించాలని స్థానిక సెక్రటరీలను పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అక్కడనుండి సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ చేరుకొని అక్కడ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీలు వెంకటేశ్వర్లు, సాంబశివరావు, ఆదినారాయణ, అనూష, స్థానిక ఆదివాసి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు సిఐటియు లో చేరిక.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపాలిటీ కి చెందిన కార్మికులు,సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ సమక్షం లోసోమవారం సీఐటీయూ లో చేరారు.స్థానిక ఇల్లందు ఏలూరి భవన్ లో మున్సిపాలిటీ, సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు వివిధ సంఘాల నుండి సీఐటీయూలోచేరిన సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సిఐటియు చేసే కార్మికోద్యమాలు, పోరాటాలకు ఆకర్షితులై కార్మికులు సీఐటీయూ లో చేరారని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని ధ్వజమెత్తారు.కార్మికుల చట్టాలు రద్దు చేసి 4కోడ్లు తెచ్చిన బీజేపీని రాబోవు ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్ మన్యం మోహన్ రావు,సుల్తానా, లు మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రేమ్ సింగ్, రాజ్ కుమార్,శ్యామ్,హరికిషన్,కళ్యాణ్,వినోద్,శంకర్,చుక్కా రాంచందర్ ,హుస్సేన్, ఎన్ సంజీవ్,ఎం బి రెడ్డి, కే శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికల బరిలో పల్లపోతు

**–ఈ నెల 28వ తేదీన జరగనున్న ఎన్నికలు**

**–ఆసక్తికరంగా జరగనున్న పోటీ**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 28వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోటీలో ప్రముఖ వ్యాపారవేత్త పల్లపోతు శ్రీనివాసు (వాసు) బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో పల్లపోతు వాసుతో పాటు దార రమేష్ కూడా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. కాగా రాష్ట్రంలో జిల్లా ల విభజన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటయ్యాక 2వ దఫా ఎన్నికలు జరుగుతున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జిల్లాలో ఆసక్తికరంగా జరగనున్నాయి.2024–2026 సంవత్సరాలకు గాను ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే బరిలో నిలిచిన పల్లపోతు వాసు జిల్లాలోని 21మండలాలకు సంభందించి ఇప్పటికే ఎన్నికైన మండల కమిటీల నాయకులను, జిల్లా కమిటీకి నామినేట్ చేసిన సభ్యులను సైతం కలుసుకొని ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతున్నారు. అలాగే వుమ్మడి ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య జిల్లా కమిటీ కి పని చేసిన నాయకులను, తనకు అనుకూలంగా ఉన్న ప్రముఖులను కలుసుకోవడమే కాకుండా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. పల్లపోతు వాసు అభ్యర్ధనను ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు, వ్యాపారవేత్తలు కూడా అంగీకరించినట్లు తెలుస్తుంది.ఈ నెల 15న ఇల్లందు, గుండాల, బోడు,అల్లపల్లి తదితర మండలాల్లో పర్యటించి అక్కడవున్న నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది, వాసుతో పాటు పల్లపోతు సాయి బాబు,ప్రేమ్ సాయి, చుంచుపల్లి మండల కమిటీ అధ్యక్షులు సురేష్, కొదుమూరి సత్యనారాయణ, ముక్క మధు, బాలసుబ్రమణ్యం,పబ్బతి శశి,మాలె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుని జిల్లా విద్యాశాఖ అధికారి మూడు రోజులు తిరగకముందునే చర్యలు తీసుకొని సస్పెండ్ చేశారు. రెండు రోజుల క్రితం మండల విద్యాశాఖ అధికారి నాగారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నేపథ్యంలో పాఠశాలకు తాళం వేసి ఉండటం, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించకుండా నకిలీ బిల్లులు తయారు చేసి నిధులను స్వాహా చేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి పెండేకట్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో విచారణ నిర్వహించి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించారు. వెంటనే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి సదరు ఉపాధ్యాయుని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే వారికి అదేవిధంగా సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సూర్య
మంగళవారం 16 ఏప్రిల్ 2024

# నా జీవితం తెరిచిన పుస్తకం

-సంపాదించిన దానిలో కొంత  నా ప్రజలకు పెట్టుకున్నా..
-రాజకీయలకతీతంగా పని చేసి, అభివృద్ధి చేశా,-ప్రతి పనిలో నామ భాగస్వామ్యం ఉంది
-జిల్లాకు రూ.8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు తీసుకొచ్చా
-కష్టపడి పైకి వచ్చా.. మళ్లీ గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
-ఖమ్మం బ్యాంక్ కాలనీలోని శ్రీ వెంకట సాయి అపార్ట్మెంట్ లో మోతారపు సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు, ఎమ్మెల్సీ తాతా మధు గారు













**ఖమ్మం -సూర్య మేజర్ న్యూస్**

నా జీవితం తెరిచిన పుస్తకం.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పైకి వచ్చా..రెండు సార్లు ఆశీర్వదించి , పార్లమెంట్ కు పంపారు.. నన్ను కన్న తల్లిదండ్రుల మాదిరి ఖమ్మం జిల్లా ప్రజలకు ఏ కష్టమొచ్చినా ముందుండి చూసుకుంటున్నాను...జిల్లా అభివృద్ధికి ఎంతో చేశాను .రాజకీయకతీతంగా ప్రజల గొంతుకై పని చేస్తూ, పార్లమెంట్ లో గళం ఎత్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు అన్నారు. ఖమ్మం 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ వెంకట సాయి అపార్ట్మెంట్ లో మోతారపుసుధాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో నామ ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. రాజకీయాలకు రాకముందు నుంచే తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తాను సంపాదించిన దానిలో కొంత తన జిల్లా ప్రజలకు పెట్టుకుంటున్నానని, ఇందులో ఎంతో ఆత్మ సంతృప్తిగా ఉందని అన్నారు. పార్టీలకతీతంగా గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తే , మరింత అభివృద్ధి కి శ్రామిస్తానని పేర్కొన్నారు.1986 -87 లో జిల్లాలో మొట్టమొదటి గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి,జిల్లా అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పించానని , 1997 నుంచి కేసీఆర్ ప్రభుత్వం వచ్చేంత వరకు జిల్లా ప్రజలకు నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ట్యా%శీ%కర్ల తో మంచినీటిని సరఫరా చేసి, ప్రజల దాహార్తిని తీర్చానని పేర్కొన్నారు. జిల్లాలో 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకురావడం జరిగిందని, ఇందుకోసం కేంద్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు వేలాది లెటర్లు రాయడంతో పాటు పార్లమెంట్ సాక్షిగా గొంతెత్తి మాట్లాడి, కొట్లాడానని చెప్పారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ గారు పేదల మనిషి అని, కష్ట పడి పైకి వచ్చి,ఆయనది  మచ్చలేని జీవితం అన్నారు. ఎంపీ గా తెలంగాణ ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు.ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తిని మళ్లీ గెలిపించుకుంటే జిల్లా ప్రజల ప్రయోజనాలు నెరవేరుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నామ ను అపార్ట్మెంట్ వసూలు శాలువా తో ఘనంగా సన్మానించారు. మోతారపు సుధాకర్ అధ్యక్షతన  జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్ళూరి జీవన్,  పార్టీ రఘునాధపాలెం మండలం అధ్యక్షులు వీరూ నాయక్, కార్పొరేటర్ మోతారపు శ్రావణి, మోరరంపూడి ప్రసాద్,  వెంకటాచారి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ ,అపార్ట్మెంట్ వాసులు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డా నాగేశ్వరరావు గారి ఇంటికెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి, మాట్లాడారు.

**నూతన వధూవరులకు నామ  దీవెనలు**

ఈ సందర్భంగా సప్తపది ఫంక్షన్ హాలులో కురుకుంట హరికృష్ణ గారి కుమార్తె  వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**పలువురికి నామ పరామర్శ**

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు గారు బ్యాంక్ కాలనీలో అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండవ వెంకట సుబ్బారావు గారిని పరామర్శించా రు.అనంతరం వీడియోస్ కాలనీలో కనకమేడల గోపాలకృష్ణ గారింటికి వెళ్లి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపాలకృష్ణ గారిని కూడా నామ నాగేశ్వరరావు గారు పరామర్శించారు. ఆయన గారితో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జగన్మోహన్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

**- తెలంగాణ మాజీ వైఎస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోసిరెడ్డి**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జన హృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విజయవాడలో జరిగిన దాడిని తెలంగాణ మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోషిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండ ంచారు. ఇది హేయమైన చర్య అన్నారు. 2024 ఎన్నికల రణరంగంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి చేతకాకనే ప్రతిపక్ష కూటమి ఇలాంటి దుర్మార్గపు చర్యలకు దారుణమైన దాడులకు పాల్పడటం పిరికిపందల చర్య అన్నారు. దీనికి ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని లక్షల మంది తల్లుల ఆశీర్వాదం ఉన్నది కాబట్టే వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన నిందితులు ఎవరైనా సరే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఈ నెల18 నుండి నామినేషన్ల స్వీకరణ

**- జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్**




**ఖమ్మం,(సూర్య బ్యూరో):**

ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.  ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిఓ సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి. బాలరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై. విక్రం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువ డిజైన్ మార్చొద్దు

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి అని కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు పస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేసి సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు అని రాంబాబు అన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాలు 2000 సంవత్సరం ప్రారంభ దశలో జరిగాయి. ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గారు దుమ్ముగూడెం సాధనకై మహాప్రస్థానం పాదయాత్ర వంద రోజులు నిర్వహించారు వామపక్ష పార్టీలు అనేక ఉద్యమాలు నిర్వహించాయి రైతు సంఘాలు దశాబ్దాలుగా దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం కృషి చేస్తున్నాయి 2005లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్టు మంజూరు చేసి 2005 డిసెంబర్ 31 అశ్వ పురం మండలం కుమ్మరి గూడెం దగర శంకుస్థాపన చేయడం జరిగింది, 2014 వరకు కాంగ్రెస్ అధికారుల్లో ఉన్న అప్పటి ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి ముఖ్యమంత్రి కేసీఆర్ దుమ్ముగూడెం ప్రాజెక్టును అప్పటివరకు ఉన్న రాజీవ్ సాగర్ ఇందిరాసాగర్ పేర్లను మార్పు చేసారు .2016 లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తిరిగి శంకుస్థాపన ఇల్లందు నియోజకవర్గం రోలపాడ్ ను బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మార్చి ఎక్కువ ప్రాంతాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. సీతారామసాగర్ గా నామకరణ చేసి నేటికీ పూర్తి కాలేదు అని అన్నారు. మరొకవైపు కృష్ణా పరిపాక ప్రాంతంలో వర్షాలు లేక నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండక ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు 2.5 లక్షల ఎకరాలు బీడుగా మారుతుంది, ఈ సంవత్సరం వేల ఎకరాలలో పంటలు ఎండిపోయాయి, కొని మండలాల్లో పశువులు త్రాగడానికి నీరు దొరకని పరిస్థితి నేడు ఉంది



ఉమ్మడి ఖమ్మం జిల్లాకి అవసరమైన సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు జూలూరుపాడు మండలం పాపకల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండు సంవత్సరాల అవుతున్న పనులు ముందుకు సాగటం లేదు. 2019లో ఏన్కూరు కామేపల్లి భూసేక అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు కాలువల పనులు ప్రారంభం కావడం లేదు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన ఉంది సత్వరమే పూర్తి చేయటం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టును నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా ఆయకట్టును రక్షించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తుంది , కామేపల్లి, కారేపల్లి మండలాల సాగు భూములకు సాగునీరు అందించాలి అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతుంది. భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలి అని కోరారు, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి లాతాదేవి, సిపిఎం మండల మాజీ కార్యదర్శి బాదావత్ శ్రీనివాసరావు, న్యూడెమోక్రసీ నాయకులు కోళ్ళ అప్పారావు , మాస్ లైన్ నాయకులు రాకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జా రామారావు,మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, మాట్లాడారు.. భూ నిర్వాసితుల సంఘం నాయకులు అంగోతు బాలాజీ, కొమ్మినేని భద్రయ్య, రామకృష్ణ, సుగుణమ్మ,గట్గా వీరయ్య, రైతులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బ్రహ్మాండనాయకుని కళ్యాణ మహోత్సవం




**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :**

వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా పచ్చని తోరణాలు వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారు అమ్మవారు పాణిగ్రహణం ను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం అంతామామిడి తోరణాలతో అలంక రించారు.వేలాదిమంది భక్తుల గోవిందనామ స్మరణలతో మంగళ వాయిద్యములతో పూర్తి ఆధ్యాత్మిక శోభతో నైనానందకరముగా కళ్యాణ మహోత్సవం జరిపించారు.శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ బ్రహ్మోత్సవంలో దేవాలయ అర్చక స్వాములు శాస్త్రో యుక్తంగా కళ్యాణ కరతువును అత్యంతం భక్తుల ఆనందోత్సవాల నడుమ నిర్వహించినారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు,విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవచనం, వరపూజ, పాదప్రక్షాళన, మధుపర్కములు,యోక్త్ర పూజ,మాంగల్య పూజా కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మాండ నాయకునికి ముత్యాల తలంబ్రాలు వధువులు శ్రీ అలివేలు మంగ,పద్మావతి అమ్మవారు శిరస్సున పోసుకున్న ఘట్టం భక్తులకు ఎంతో మధురానుభూతిని కలిగించింది.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయము నుండి పంపిన ముత్యాల తలంబ్రాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి జగన్ మోహన్ రావు దంపతులు స్వామి వారికి సమర్పించారు.

గ్రామపంచాయతీ తరపున ఆనవాయితీగా తెచ్చు పట్టు వస్త్రములు, ముత్యాల తలంబ్రాలను కార్యదర్శి సురేష్ దంపతులు ఆధ్వర్యంలో మేళ తాళాలు కోలాట బృంద సభ్యుల మధ్య తీసుకొని వచ్చి ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ దంపతులు స్వామి వారి కళ్యాణం వద్ద అందజేశారు.దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మలా కుమారి దంపతులు స్వామి వారికి, అమ్మ వార్లకు పట్టు వస్త్రములుసమర్పించారు.కోటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలోనే స్వామి వార్ల “తెప్పోత్సవం”ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు.స్వామి వారి కళ్యాణం కొరకు”వకుళ మాత” స్టేడియం పేరుతో కళ్యాణ వేదిక నిర్మిస్తున్నారని ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపినారు. భక్తులు అధిక సంఖ్యలో వేలాదిగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించి పరమానంద భరితు లయ్యారు.జమలాపురం, వెంకటాపురం,రేమిడిచర్ల, ఎరుపాలెం,మధిర, తిరువూరు,మైలవరం, ఇబ్రహీంపట్నం,కంచికచర్ల, గంపలగూడెం ప్రాంతముల నుండివేలాదిగా భక్తులు తరలివచ్చారు.వచ్చిన భక్తులకు మంచినీరు, మజ్జిగ,ప్రసాదముల వితరణములతో పాటు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి నూతన వధు వరులైన స్వామి వారు అమ్మ వార్లు గ్రామసేవగా శేష వాహనంపై ఉంచి భక్తజన సందో హ స్వాగతముల మధ్య ఊరేగింపుగా గ్రామ చెరువు నందు జరగనున్న తెప్పోత్సవము అని పిలువబడు “ప్లవంగోత్సవం” కార్యక్రమానికి తీసుకుని వచ్చారు. స్వామి వారి తెప్పోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల ప్రాంతంలో నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి తెప్పోత్సవమును తిలకించి ఆనందో పరవశు లైనారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు,వి. ఎస్.కె ఫౌండేషన్ అధినేత వేజెండ్ల సాయికుమార్, నన్నపనేని రామారావు, మాజీ సర్పంచ్ ముల్పూరి స్వప్న, ఉప సర్పంచ్ మల్లిక, ఆలయ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, జమలాపురం గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొన్నారు.

# 4 ఎకరాలలో పశుగ్రాసం దగ్ధం

## దీని విలువ సుమారుగా 20 వేల రూపాయలు



**కల్లూరు సూర్య న్యూస్ ఎప్రిల్ (15) :**

మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు వరి గడ్డి వామి అర్ధ రాత్రి 1 గంట సమయంలో ఆయన మాతృమూర్తి, మూత్ర విసర్జనకు బయటకు రాగ ఆ సమయంలో మంటలు చెలరేగు తుండటం చూసి ఆమె కేకలు వేస్తుండగా, ఇరు ప్రక్కల వారు, వచ్చినప్పటికీ కూడా ఫలితం లేకపాయే, వేణు వెంటనే అగ్ని మాపక సిబ్బంది సత్తుపల్లి కి ఆ సమయంలో చారవాణి ద్వారా వారికి విషయం తెలుపగా వారు సత్తుపల్లి నుండి సుమారుగా 2 గంటలకు కిష్టయ్య బంజరు చేరుకోగావారు మంటలను ఆర్పే క్రమంలో,అప్పటికే కాలి బూడిద అయినట్లుగా యజమాని పసుపులేటి శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే కల్లూరు పోలీసులకు సమాచారం అందించగా ఏ ఎస్సై పుల్లారావు,వారి సిబ్బంది వచ్చి వివరాలు సేకరించినట్లుగా బాధితులు శ్రీనివాసరావు తెలిపారు.

# ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 15 రఘునాధపాలెం మండలం చెరువు కొమ్ము తండా గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఉచిత కుట్లు మిషన్ శిక్షణ కేంద్రం మూడు నెలల పాటు నిరుపేద మహిళలకు అనిత టీచర్ శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత టైలరింగ్ సర్టిఫికెట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన్న ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జంపన్న మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు స్వయం శక్తితో ముందుకు సాగాలని జంపన్న అన్నారు.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 15, సూర్య న్యూస్**

బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ యువ రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. మొదటి రోజు ఆర్కే ఫౌండేషన్ తరపున ఇనపనూరి రాధాకృష్ణ. 400 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ రాధాకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు ఆంబోజు శ్రీనివాసరావు, ఎస్కె గుమ్ షావలి, నందిపాటి రవి, కే సాంబ, పి సుధాకర్, ఆర్టీసీ టిఐ 3 సుబ్బారావు, ఎస్కె పాషా, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

